www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 18 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సచివాలయంలో మేయర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 12వ డివిజన్ 12/1 అల్లీపురం సచివాలయాన్ని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ సోమవారం పరి శీలించారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను మేయర్ దష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక 12వ డివిజన్ 12/1 అల్లీపురం సచివాలయంను సందర్శిం చడం జరిగిందన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు పెన్షన్లు, అమ్మవడి, రేషన్ కార్డులు, టిడ్కో ఇళ్ళు తదితర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా, పథకాలు అందే క్రమంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీసినట్లు తెలిపారు. సమస్య ఏదైనా ఫోన్ ద్వారా కాని, నగరపాలక సంస్థ కార్యాలయంలో నేరుగా కాని తమను సంప్రదించవచ్చున్నారు. స్థానిక నాయకులు రమేష్, షఫీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న మేయర్ పి స్రవంతి

నాడు-నేడు పనులపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ ఎం హరినారాయణన్

నాడు -నేడు పనులపై సమీక్షిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో నాడు- నేడు రెండో విడత అభివద్ధి పనుల ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, ఎంపిడిఒలు, ఎంఇఒలు, ఆయా శాఖల ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై ప్రత్యేక దష్టి సారించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నాడు నేడు రెండో విడత పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంఈఓ లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల పాటు చేపట్టనున్న పనులకు సంబంధించి ఒక ప్రణాళికను రూపొందించుకొని, ఆ ప్రకారం అన్ని పాఠశాలల్లో నాడు నేడు పనులను చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతివారం ఎంపీడీవోలు, ఎంఈఓ లు పనుల పురోగతిని సమీక్షిం చాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పూర్తి బాధ్యత వహించి పనులు పర్యవేక్షిం చాలన్నారు. ప్రతిరోజు పని జరుగుతున్న పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. మేస్త్రీలు, కూలీలు అవసరమైనచోట ఇతర ప్రాంతాల నుంచి రప్పించుకుని బందాలుగా పనిని వేగంగా చేపట్టాలన్నారు. పనులకు సరిపడ ఇసుక, కంకర, సిమెంట్, స్టీల్ ను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఏపీఎంలు విద్యాభివద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. జూన్ 2వ వారం పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి అన్ని మరమ్మత్తు పనులు పూర్తిగా చేపట్టాలన్నారు. మరమ్మత్తు పనులు పూర్తి చేసి కొత్త పనులు చేపట్టాలన్నారు. ఇప్పటివరకు పనులు మొదలుకాని పాఠశాలల్లో ఈ శనివారంలోగా పనులను ప్రారంభిం చాలన్నారు. పనులకు సంబంధించి ఇన్వాయిస్ లను సకాలంలో అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం మండలాల వారీగా ఎంపిక చేసిన పాఠశాలల్లో చేపడుతున్న అభివద్ధి పనులపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాథ్, డిఇఒ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, ఎంపిడిఒలు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతికి కారకులైన వారిపై

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మృతికి కారకులైనవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు ఆ సంఘం ఆ సంఘం ఓ ప్రకటన విడుదల చేసింది. గత మూడు రోజుల క్రితం కనుపర్తి పాడు ప్రాంతంలోని ఇంజనీరింగ్ కళాశాల మహిళా హాస్టల్లో ఉన్న విద్యార్థిని మరణానికి కారణమైనటువంటి యాజమాన్యంపై తక్షణమే క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కళాశాలకు ప్రభుత్వ గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసిం హాలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయ విచారణ చేపట్టి విద్యార్థుల మృతికి కారణమైన టువంటి ఈ కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్పై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు.

ప్రజలతో మాట్లాడుతుతున్న ఎంఎల్ఎ

సమస్యల పరిష్కారానికి కృషి : మానుగుంట

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

అంకభూపాలపురంలో సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి సూచించారు. ఆ గ్రామంలో సోమ వారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. రామచంద్రాపురం, అంకభూపాలపురం గ్రామాల్లో ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాలు అందిన తీరు గురించి మాట్లాడారు. ఇంకా ప్రజల నుంచి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో సిబ్బందితో మాట్లాడారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందన్నారు. విద్యుత్ స్తంభాలు మరమ్మత్తులకు గురయ్యాయని, వెంటనే చేయించాలని ఎఇకి సూచించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి రూ.15 లక్షలు, అంకభూపాలపురం నుంచి వలేటివారిపాలెం వరకు వెళ్లే రోడ్డు మరమ్మత్తులకు రూ.15 లక్షలు నిధులు కేటాయించనున్నట్లు వివరించారు. సచివాలయ సిబ్బంది గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జడ్పీటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక, గ్రామ సర్పంచ్ ప్రగడ ఆదిలక్ష్మి, వైసిపి నాయకులు బాపతు మాలకొండారెడ్డి, బొమ్మారెడ్డి తిరుపతిరెడ్డి, ప్రగడ వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రమాద బీమా చెక్కులు అందజేత

చెక్కులు అందజేస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తూ ప్రమాద వశాత్తు మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రమాద బీమా కింద 20.90 లక్షలకు సంబంధించి రెండు చెక్కులు, ఐదు అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కులను, ఒక విడో ఫండ్ చెక్కు, పదవీ విరమణ పొందిన ఇద్దరు హోంగార్డులకు చెక్కులనుఎస్‌పి డాక్టర్ కె. తిరుమలేశ్వర రెడ్డి అందజేశారు. సోమవారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్ర మంలో బాదిత కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. కొండా పురం పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ ఎం. శ్రీహరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గ్రూప్ పర్సనల్ ప్రమాద బీమా కింద మృతుడు భార్య పద్మావతికి రూ.20,65,000/- చెక్కు, ఇస్కపల్లి పోలీసు స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న యు .సురేష్ ప్రమాదంలో మృతి చెందగా గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమాగా మృతి భార్య వాణికి రూ.20,90,000/- చెక్కును అందజేశారు. విధి నిర్వహణలో మృతిచెందిన 5 పోలీసు కుటుంబాలకు లక్ష చొప్పున అడిషనల్ కార్పస్ ఫండ్ చెక్కులను అందజేశారు. బాలాజీ నగర్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన హెడ్‌కానిస్టేబుల్ 149 ఎన్.వెంకటశేషయ్యకు రూ. 4,01,860/- ల చెక్కు, హెడ్‌కానిస్టేబుల్ -201 పి. లక్ష్మయ్య కు. రూ. 4,16,761/- ల చెక్కును జిల్లాలో పని చేస్తున్న హెూంగార్డులు అందరూ కలసి వారి యొక్క ఒక్కొక్కరోజు గౌరవ వేతనము చెక్కులను అందజేశారు. అడిషనల్ యస్.పి(అడ్మిన్) హిమవతి, అడ్మినిస్ట్రేషన్ అధికారి విజయ కుమార్, పి. సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష, హెూం గార్డ్స్ డిఎస్‌పి చంద్రమోహన్, ఆర్ఐ పౌల్ రాజ్ ఉన్నారు.

మోడీని గద్దె దించాల్సిందే..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిందేనని నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నరుకూరులో మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడు కొందాం.. ప్రచార భేరి కార్యక్రమం జరిగింది. రాజా మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొట్టి తన పబ్బం గడుపు కొంటోందని రాజా ఆరోపించారు. కార్పొరేట్ దిగ్గజాలు అంబానీ, ఆదానిలకు ప్రధాని నరేంద్ర మోదీ దేశ సంపదను దోచి పెడుతున్నారని రాజా ధ్వజం ఎత్తారు. నరేంద్ర మోదీ అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల సామాన్య లు, పేదలు జీవితాలు అస్తవ్యస్థంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కరప త్రాలను పంపిణీ చేశారు. సిఐటియు ఆటో యూనియన్ వర్కర్స్, తదిత రులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

నిబంధనలు ఉల్లంఘిస్తున్న

కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎఐఎస్ఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

వేసవి సెలవు దినాల్లో తరగతులు నిర్వహించరాదన్న ప్రభుత్వ నియమ నిబం ధనలను తుంగలో తొక్కి కొన్ని కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించిన తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు స్వేచ్ఛను దూరం చేసే కార్పొరేట్ కళాశాల గుర్తిం పును రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఇంటర్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం అధికారిని కలిసిన ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన తర్వాత కార్పొరేట్ కాలేజీల యాజమాన్యం వారు ర్యాంకుల దాహాలతో విద్యార్థులకు స్వేచ్ఛను దూరం చేస్తూ ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన విద్యార్థులకు పరీక్షలు ముగిసి 20 రోజులు కూడా కాకుండానే వెంటనే రెండవ సంవత్సరం సిలబస్ ను చెబుతున్నారు. దీనివలన విద్యార్థులు మానసికంగా స్వేచ్ఛను కోల్పోతూ నలిగిపోతు న్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ ఐ ఓ కార్యాలయం ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిషోర్ నగర అధ్యక్షుడు శివం వర్మ ఏఐఎస్ఎఫ్ నాయకులు స్వరూప్, లీలాష్, మౌళి,రాఘవేంద్ర, అవినాష్, జహీర్, వికాస్, సుహేల్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

తీర్మానం ఉపసంహరించుకోవాలి

గిరిజన ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు : బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను ఎస్‌టి జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు కలెక్టరేట్‌లో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమానికి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ నాయకులు హాజరై కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 27.39 లక్షల మంది గిరిజన జనాభా , 47.8శాతం అక్షరాస్యత కలిగి ఉన్నట్లు అప్పటి ప్రభుత్వం ఒక అంచనాకు వచ్చిందన్నారు. ఆధార్‌కార్డులు లేకపోవడంతో ఎంతో మంది గిరిజనలు ప్రభుత్వ పథకాలను అందుకోలేని దుస్థితిలో ఉన్నాయన్నారు. అటువంటి తరుణంలో 40లక్షల మంది జనాభా గల బోయ, వాల్మీకులను గిరిజన జాబితాలో చేరిస్తే రిజర్వేషన్లు ప్రశ్నార్థక మౌతాయన్నారు. సమస్యను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినారి ప్రభాకర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బిఎస్‌పి నాయకులు

175 స్థానాల్లో పోటీ : బిఎస్‌పి

ప్రజాశక్తి ఆత్మకూర్ అర్బన్

రానున్న 2024 ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి అన్నారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు పుష్పాంజలి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. పరంజ్యోతి మాట్లాడుతూ బిసిలకు 100 సీట్లు ఇచ్చేందుకు బిఎస్‌పి సిద్ధంగా ఉందన్నారు. టిడిపి, వైసిపిలు బహుజనులకు చేసిందేమీ లేదన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షులు నంద ఓబులేసు మాట్లాడారు. జిల్లా ఇన్‌ఛార్జి శ్రీరామ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అశోక్, ఉపాధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జ్యోతి శ్రీను, ఆత్మకూరు మండల అధ్యక్షులు చింత రమేష్, ఉపాధ్యక్షులు శేషయ్య, చేజర్ల మండలం అధ్యక్షులు దివానపు వెంకటేశ్వర్లు, సంగం అధ్యక్షులు గంటా సునీల్, అనంతసాగరం అధ్యక్షులు కాలువ రాహుల్ పాల్గొన్నారు.

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం

కలెక్టర్ హరినారాయణన్

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసు కుంటున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్క అధికారి నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిం చకుండా జవాబుదారి తనంతో పరిష్క రించాలని కలెక్టర్ హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాం గణంలో నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి కలెక్టర్ హాజరైయ్యారు. జిల్లా అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పందన కార్యక్రమానికి అందే అర్జీలు మళ్లీ మళ్లీ పునరావతం కాకుండా సంతప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు పటిష్ట చర్యలు తీసు కోవాల న్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో పరిష్కరించిన అర్జీలు మరలా వస్తున్నాయని అలాంటి అర్జీలపై

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి

ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులను పిలిపించి పరిష్కారం చేయగలిగినవి చేయాల న్నారు. ఎక్కువగా ప్రజా సమస్యలు వచ్చే శాఖలైన సాంఘిక సంక్షేమం, బిసి., ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, మహిళా సంక్షేమం, జిల్లా గ్రామీణా భివద్ధి సంస్థ, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ, జిల్లా పంచాయతీ అధికారి,విద్య, వైద్య ఆరోగ్య శాఖ, మైన్స్, సర్వే, మునిసిపల్, హౌసింగ్, విద్యుత్ తదితర శాఖల అధికారులు హాజరు కావాల న్నారు. నుడా విసి టి. బాపిరెడ్డి, జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డి ఆర్ డి ఏ,మెప్మా, గహ నిర్మాణసంస్థ పీడీలు సాంబశివరెడ్డి, రవీంద్ర, వెంకట దాసు, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, జిల్లా విద్యా శాఖ అధికారి గంగాభవాని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పెంచలయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ కష్ణమో హన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రాజు, జిల్లా ఉద్యాన శాఖాధికారి సుబ్బారెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి కనకదుర్గా భవాని పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి దాతల విరాళం

నగరంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నడపబడుచున్న క్యాన్సర్ ఆస్పత్రి లో నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణానికి తమ వంతు సాయంగా నగరవాసులు మునగా వరలక్ష్మి తన భర్త జ్ఞాపకార్థం రూ.10లక్షలు చెక్కును, పావులూరు మాలకొండయ్య, మహాలక్ష్మి రూ. 5 లక్షలు చెక్కును కలెక్టర్ ఎం. హరి నారాయణన్ కు స్పందన కార్యక్రమంలో అంద జేశారు. చెక్కులను అందచేసిన దాతలతో క్యాన్సర్ ఆసుపత్రి ఎంసి సభ్యులు రంగయ్య నాయుడు, డా.నాగేశ్వరరావు, లక్ష్మీ పాల్గొన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో అర్జీలు స్వీకరణ

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో ఎస్‌పిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.తిరుమ లేశ్వరరెడ్డి హాజరైయ్యారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 02.30 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమంలో బాధితుల నుంచి 88 ఫిర్యాదులు స్వీకరించారు. గతంలో ఎస్‌పి నిర్వహించిన విధంగా సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు అందరికీ భోజన వసతి కల్పించారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించేందుకు ముందుగా మీడియాతో ఆయన మాట్లాడుతూ వద్దులు, తల్లిదండ్రులను ఆస్థి విషయమై వేధించే పిల్లలు, బంధువులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్థి, స్థల వివాదాలు వంటి సున్నితమైన సివిల్, కోర్టు వ్యవహారాలలో నిషితంగా పరిశీలించి న్యాయపరమైన సలహాలు పొందిన అనంతరం సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. భార్యాభర్తల వివాదాలతో కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండా పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించి చక్కదిద్దాలని సూచనలు చేశారు. ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేసే వారి పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలని, ఆర్థికంగా చితికిపోవద్దని, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచనలు చేశారు. దొంగతనాల కేసులలో బందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తు రికవరీకి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రేమ పేరుతో పరిచయాలు ఏర్పరుచుకొని పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేసే వ్యక్తులు, అటువంటి సాన్నిహిత్యాల పట్ల యువత అప్రమత్తంగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భాదితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి భాధితులకు న్యాయం చేసేలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో...

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు వేగవంతంగా పరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. 'డయల్ యువర్ కమీషనర్' కార్యక్రమము లో భాగం గా ఫోన్ కాల్స్ ద్వారా 14 ఫిర్యాదులను అందుకున్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్దిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగర వ్యాప్తంగా డ్రైను కాలువల్లో పూడికతీత, సిల్ట్ తొలగింపు తదితర పారిశుధ్య నిర్వహణ పనులను ప్రణాళికా బద్దంగా పూర్తి చేయాలని సూచించారు. అన్ని డివిజనుల్లో జనావాసాల మధ్య సంచరిస్తున్న పందులు, ప్రమాదకరంగా మారిన వీధి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాలు అవసరమైన అన్ని ప్రాంతాల్లో వెంటనే సౌకర్యం కల్పించాలని, చెడిపోయిన దీపాల స్థానంలో నూతన దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పారదర్శకమైన పరిష్కారాన్ని, సూచించిన గడువులోపు అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కషి చేయాలని కమిషనర్ కోరారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ వికాస్ మరమ్మత్

గ్రామాల అభివృద్ధికి సమిష్టి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారానికి సమిష్టి కృషి చేయాలని ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంపిపి కేతా వేణు గోపాల్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సమావేశం నిర్వహించారు. వైద్యాధికారిణి డాక్టర్ అనూష మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరోనా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇరిగేషన్ ఏఈ సురేష్ బాబు మాట్లాడుతూ ఆత్మకూరు వరకు సోమశిల జలాలు రెండో పంటకు అందే అవకాశం ఉందన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుధ్య పనులపై అశ్రద్ధ చేయొద్దన్నారు. స్పందన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని పెండింగ్లో లేకుండా చూసుకోవాలని తెలిపారు. హౌసింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో 22 లేఅవుట్లు ఉన్నాయన్నారు. రావులకొల్లు, అప్పారావుపాలెం, నాగులపాడు, రామసాంపల్లి, బండారుపల్లి తదితర గ్రామాల్లో లేఅవుట్లలో ఇబ్బందులు ఉన్నాయని అందువల్ల అనువైన స్థలాలను పరిశీలించి లేఅవుట్లకు సిద్ధం చేయాలని తహశీల్దార్ లక్ష్మీ నరసింహాను ఎంపిపి కోరారు. జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, వైస్ ఎంపిపి కంభంశెట్టి ప్రమీల, ఎంపిటిసిలు తోమాటి శశిధర్‌రెడ్డి, వేనమ్మ, సర్పంచులు, తహశీల్దార్ లక్ష్మీనరసింహ, ఎపిఒ శిరీష, విద్యుత్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి

'దళితబంధు' అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : దళిత బంధు పథకాన్ని తెలంగాణలో అమలు చేస్తున్న విధంగా ఆంధ్రాలో కూడా అదే పథకాన్ని అమలు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి పేర్కొన్నారు. సోమవారం ఈ మేరకు ఆర్‌డిఒకి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడు తూ జగనన్న ప్రభుత్వం దళిత గిరిజన సంక్షేమ పథకాలను రద్దుచేసి నవరత్నాలకు మళ్లించడం వల్ల ఆర్థికంగా చితిగిపోతున్నామని పేర్కొన్నారు. దానిమూలంగా అనేక యాప్‌ల ద్వారా ప్రయివేట్ సంస్థల ద్వారా తండల వ్యాపారుల ద్వారా అధిక వడ్డీలకు తీసుకొని అప్పులు పాలవుతున్నారని తెలిపారు. దళితబంధు రూ.10లక్షలు రుణంగా ఇచ్చి ఆదుకుంటే పక్కన ఉన్న తెలుగు రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చెందుతుంటే ఇంటింటికి జగనన్న హామీ పత్రం అంటిస్తున్నారని తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఆలోచించి చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి రూ.10 లక్షలు ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని సంక్షేమ హాస్టళ్లను సంక్షోభంలోకి నెట్టి, వారికి నాడు-నేడు కూడా అమలు చేయకుండా ఉన్నారని తెలిపారు. హాస్టళ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని తెలిపారు. జెడ్డా వాసు, రాహుల్, రాంబాబు, జరుగు మల్లి, విజయరత్నం, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు ఎస్టీకాలనీకి చెందిన తలపల ఏసురత్నం పూరిగుడిసె ఆదివారం అగ్నికి ఆహుతైంది. దీంతో కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న పోకూరు గ్రామ సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గట్టమనేని సుబ్బారావు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నేతల ద్వారా రూ. పదివేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. నియోజకవర్గ టిడిపి క్రిస్టియన్‌సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి రూ.5వేలు, 25కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో గట్టమనేని లక్ష్మినరశింహం, వడ్లమూడి లక్ష్మినరశింహం, మన్నం వెంకట్రావు, అత్తోట వెంకటేశ్వర్లు, గురిజాల బెంజిమెన్, బద్దిపూడి శిఖామణి, అత్యాల అనిల్, గట్టమనేని శంకర్, గౌడపేరు శింగయ్య, జి కిషోర్, షేక్ హుస్సేన్, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీలోని టిడ్కో భవనాలలో నివాసముంటున్న ప్రజలు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున వారి సమస్యలను పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు. వెంటనే ఆర్‌డిఒ తహశీల్దార్‌కు ఫోన్ చేసి టిడ్కో భవనాలలో నివసిస్తున్న వారికి రేషన్ పంపిణీ చేయాలని సూచించారు. మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్‌బాషా, మహిళా నాయకురాలు వడ్డమూడి వజ్రమ్మ, స్థానికులు ఆత్మకూరు ఆర్‌డిఒను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దావా పెంచలరావు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాల నుండి సుమారు 400 కుటుంబాలు ఇక్కడ నివసిస్తున్నాయని వారికి గత 4 నెలల నుండి రేషన్ పంపిణీ చేయడం లేదని పట్టణానికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాలంటే ఇబ్బందికరంగా ఉందని ఆర్‌డిఒకు తెలిపారు. వెంటనే ఆర్‌డిఒ, తహశీల్దార్‌కు ఫోన్ చేసి ఇక్కడ వలంటీర్ల ద్వారా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాషా, వజ్రమ్మ, కోటేశ్వరమ్మ, మైనారిటీ నాయకులు షేక్ మీరా మొహిద్దీన్, సుల్తాన్, మహిళా నాయకురాలు కోటేశ్వరి, దళిత నాయకులు వెంకటేష్, వడ్డెర సాధికార సమితి కన్వీనర్ చల్లా మాల్యాద్రి, శ్రీదేవి, రామచంద్రారెడ్డి, కొండారెడ్డి, షేక్ యాసిన్ బాషా, కోసూరు చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోతిరెడ్డిపాలెంలో మట్టి మాఫియా

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఉన్న మట్టి మాఫియా నుండి తమ గ్రామాన్ని కాపాడాలంటూ సోమవారం ఆ గ్రామస్తులు టిడిపి నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ పద్మజకు సిఐ రామకృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు తిరుమూరు అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా కోవూరు పెన్నా పరివాహక ప్రాంతంలోని పోర్లుకట్ట గ్రామంలోని అధికార పార్టీ చెందిన నాయకులు అధికారులను అడ్డం పెట్టుకుని మట్టిని తరలిస్తున్నారన్నారు. నిత్యం వందల ట్రాక్టర్లతో మట్టిని ఎత్తుతున్నారని తెలియజేశారు. గ్రామంలో ఉన్న శ్మశానాన్ని సైతం వారి మట్టి దాహానికి బలవుతుందన్నారు. ఈ మట్టి మాఫియా నుండి తమ గ్రామాన్ని కాపాడాలని వేడుకున్నారు. గతంలో అనేకసార్లు పోలీసులకు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇంత మల్లారెడ్డి, ఎంపిటిసి నాగరాజు, సూరిరెడ్డి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి తిరుమూరు రవీంద్రరెడ్డి, మాజీ సర్పంచ్ అంగిరేకుల కృష్ణప్రసాద్, జివి నాగరాజు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా అందజేత

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం పంచాయతీ పరిధిలోని ఆంజనేయపురం గ్రామానికి చెందిన ప్రభుకావేరి కళ్యాణ్ అనే వ్యక్తి 7వ తేదీ యాక్సిడెంట్‌లో మరణించగా, వైఎస్ఆర్ బీమాలో భాగంగా సోమవారం వారి భార్య కుటుంబ సభ్యులకు మట్టి ఖర్చుల నిమిత్తం వారికి ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గం యువజన విభాగం కమిటీ సభ్యులు అవుల శ్రీనివాస్ (వాసు) ఆధ్వర్యంలో రూ.10వేలు వారికి అందజేశారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కటారి సుబ్రమణ్యం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్, వాలంటీర్లు పాల్గొన్నారు.

కొండబిట్రగుంటలో ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, జెఎన్‌టియు అనంతపురం యూనివర్సిటీ ఆదేశాల మేరకు కొండ బిట్రగుంట ఎస్‌సి, ఎస్‌టి కాలనీలో స్పెషల్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేయగా ఆదివారం నాడు శానిటైజేషన్ కార్యక్రమం, సోమవారం ప్లాస్టిక్ సంపూర్ణ నివారణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు ఎ.కిరణ్ కుమార్, వై.కిరణకుమార్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : పరమార్థ నాది ఐతే రక్తదానం పరకార్య అని, రక్తదాతలు రోగాల్లో పాలిటి ఆత్మబంధువులు అని ఆద్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెజవాడ ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఆద్య ఫౌండేషన్ మూడవ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కోవిడ్ -19 సందర్భంగా తమ సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలకు మంచి గుర్తింపు లభించిందన్నారు. విద్య, వైద్య రంగాలలో తమ సేవలు కొనసాగుతాయని ప్రసన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది యువత యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆద్య ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున, విజయ్, జగదీశ్, యోగానంద, సాయి, లోకేష్, రెడ్‌క్రాస్ బాధ్యులు రవిప్రకాష్, ప్రసన్నాంజనేయులు, హనుమకుమార్, లక్ష్మీకాంత్ సిబ్బంది, కూరపాటి కృష్ణారెడ్డి, వారణాసిరెడ్డి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి-కావలి : జలదంకి అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుంచాల.మానస కుటుంబానికి తామున్నామని సోమవారం హ్యాపీ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్.ఫనీఖాషా సత్వరం కుటుంబానికి అవసరమైన 50కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు, వంటపాత్రలు, దుస్తులు దుప్పట్లతో పాటు రూ.2వేల సాయం అందించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు మొగల్.సిరాజ్ అహ్మద్ బేగ్ మాట్లాడుతూ నిరాశ్రయులైన కుటుంబానికి చేయూతనిచ్చిన హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఫనీఖాషా చేస్తున్న సేవలను కొనియాడారు. కుటుంబానికి అన్నివిధాలుగా సంస్థ సాయపడుతుందన్నారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ మొహమ్మద్. మునీర్, బి.వి.రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.వి.ఎన్. ప్రసాద్‌రావు, సంస్థ సభ్యులు కుమ్మరిగుంట. అనిల్, సయ్యద్.నౌషాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు 'కాళ్ల' చేయూత

ప్రజాశక్తి-జలదంకి : విధి వంచితులైన అభాగ్యులకు కాళ్ల చారిటబుల్ ట్రస్ట్ సదా అండగా నిలుస్తుందని ట్రస్ట్ చైర్మన్ కాళ్ల సురేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన జలదంకి గట్టుపల్లి రోడ్డు సెంటర్లో నివాసం ఉంటున్న విధి వంచితులు కుంచాలి మానసకు సోమవారం రూ.20వేల నగదు సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వారి నివాసం ఉంటున్న పూరిగుడిసె అగ్ని ప్రమాదంలో ఆహుతికి ఆయిపోయిందని తెలిపారు. దీంతో సర్వం కోల్పోయిన వారు కట్టుబట్టలతో జీవనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆమె కష్టం కాళ్ల ట్రస్ట్ చెంతకు చేరడంతో స్పందించి, ఆమెకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. పిల్లల విద్యాభ్యాసాలకు అండగా ఉంటామని హామీనిచ్చారు. ఆయనవెంట అంబటి ప్రసాద్ నాయుడు, ముచ్చాల మధుసూదన్ రెడ్డి, వేమూరి మహేశ్వర్‌రెడ్డి, గంటా శరత్ బాబు, బి.ప్రసాద్, ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-సంగం : రంజాన్ పండుగ సందర్భంగా సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలో 150 నిరుపేద ముస్లిం మహిళలకు సహారా ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఉప్పుచిక్కిరెడ్డిపాలెం వారి ఆధ్వర్యంలో చీరలు, సేమియాలు, చక్కెర పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మైనార్టీ నాయకుడు అల్లాభక్షు, వైసిపి నాయకులు శంకరయ్య, సయ్యద్ సర్దార్, సొసైటీ అధ్యక్షుడు యస్‌దాని బాషా, సభ్యులు పఠాన్ రహమతుల్లా, దాత గౌసేభాషా, సొసైటీ అధ్యక్షుడు యస్‌దాని భాషా పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన గట్టుపల్లిరోడ్డు సెంటర్లో ఎస్‌ఐ వీరేంద్రబాబు వాహనాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో వాహనాలను ఆపి వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి అపరాధ రుసుము విధించారు. దీనితో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ వాడకంపై జరిగే నష్టాలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వాహనదారులకు క్షుణ్ణంగా వివరించారు. లేని వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి వాహనదారులను హెచ్చరించారు. ఆయనవెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్కిటెక్ట్‌పై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-కొడవలూరు : నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో వెబెక్ ఆర్కిటెక్ట్‌పై 3, 4వ సంవత్సరం సివిల్ బిటెక్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.కుమార్ బాబు ప్రసంగించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి జి శివ కుమార్ రెడ్డి, కళాశాల చైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబు నాయుడు, డైరెక్టర్ అడ్మినిస్ట్రేషన్ పి.కృష్ణ చైతన్య, సివిల్ ఇంజనీర్ అధిపతి సుప్రజా, ప్రవీణ్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాని మోడీని గద్దె దింపాలి

పలుచోట్ల జరిగిన ప్రచార భేరిలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-కోవూరు

మోడీని గద్దె దింపి, దేశాన్ని కాపాడుకోవాలని కోరుతూ బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై మండలంలో కొనసాగుతున్న ప్రచార భేరి సోమవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా తొలుత బంగ్లాసెంటర్, పిఆర్ కాలనీ, మైథిలీహాల్ సెంటర్ ప్రాంతాల్లో ప్రచార భేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం నాయకులు ఎస్‌కె బాబు మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు మీటర్లు పెట్టడానికి వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై అనేక రకాలుగా భారాలను మోపుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు వారికి కట్టబెడుతూ అడుగుతున్న మేధావులను ప్రజలను అణచి వేయాలని చూస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరంలో మూడు నల్ల చట్టాలను తీసుకుని వచ్చిందన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు 13 నెలల పాటు పోరాడి పార్లమెంట్లో రద్దు చేయించారని తెలిపారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలను పిలిచి ఢిల్లీలో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, నాయకులు శేషయ్య, రమణయ్య, ఏజ్దానీ, బుజ్జయ్య, పెద్దన్న, మణి, హరి, సురేష్, సురేంద్ర, చాన్‌బాషా, మోహన్, హసీనా, కాలేషా, ఖాదర్ బాషా, విజయ్ రత్నమ్మ, విజయమ్మ, పెంచలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై మండలంలోని మైపాడు, కొరుటూరు, గంగపట్నం, ఇందుకూరుపేట, గమల్ల పాలెం గ్రామాల్లో సోమవారం వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల అధ్యక్షులు షాన్వాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేటీకరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు పాలనను ప్రజల చైతన్యంతో ఉద్యమించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కట్టాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వేణు, సిపిఎం నాయకులు రామిరెడ్డి, యువజన నాయకులు చీమకుర్తి శ్రీనివాసుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని ప్రచార భేరిలో భాగంగా ఏకలవ్య నగర్‌లో జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి ఆధ్వర్యంలో సోమవారం ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అధిక ధరలకు వ్యతిరేకంగా భారతదేశంలోని గాలి, నీరు, ఆకాశం, గనులు, సముద్రం, ఇలా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడానికి పూనుకుంటున్న మోడీని గద్దె దించాలని ఆయన ప్రజలకు వివరించారు. ఉపాధి హామీ పనులు గ్రామీణ ప్రాంతంలోనే కాకుండా పట్టణాలలో కూడా పేదలకు వర్తించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు ఉపాధి కూలీలను పెంచాలని పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏకలవ్య నగర్ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండలంలోని అన్నారెడ్డిపాలెంలో 3వ రోజు సోమవారం ప్రచారభేరి కార్యక్రమాన్ని పర్యటించారు. ఈ సందర్భంగా తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను పిలిచి ఢిల్లీలో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి మోహన్, రైతు సంఘం మండల కార్యదర్శి అంకయ్య, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

చేతిపంపు బోర్లు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి

ఆర్‌డిఒకు వినతి అందజేస్తున్న సిపిఎం నాయకులు

కావలి పట్టణం 36వ వార్డు చెరువుకట్ట గిరిజన కాలనీ ప్రజలు తమ కాలనీలో రెండు బోర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఆర్‌డిఒ వి.కె.శీనా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తాము సుమారు 30 సంవత్సరాల నుండి పాచి పనులు, బేల్దారి పనులు, చేతివృత్తులు చేసుకొని జీవించే పేదవారమని సుమారు 120 కుటుంబాలు నివాసముంటున్నామని తెలిపారు. తమ కాలనీకి ప్రభుత్వం కరెంట్ వసతి కల్పించిందని ఒక బోరు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బోరులో సక్రమంగా నీళ్లు రావడంలేదని అరకొర నీళ్లు వస్తున్నాయని అవి కూడా మట్టితో కలుషితమైన నీళ్లు వస్తున్నందున నీళ్లకు ఈ కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ వేసవిలో ఇంకా చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టి నీటిసమస్యను తీర్చేందుకు తమ కాలనీలో వెంటనే రెండు బోర్లు ఏర్పాటు వేయించి సమస్యను తీర్చాలని ఆర్‌డిఒను ప్రజలు కోరారు. అందుకు ఆర్‌డిఒ స్పందిస్తూ తప్పకుండా సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, నంబూరి రమణయ్య, పి.భవాని, రాపూరి జ్యోతి, షేక్.బాబులు స్థానికులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డిపో మూసివేత ప్రయత్నం మానుకోవాలి

- జాయింట్ యాక్షన్ కమిటీ

ప్రజాశక్తి - కావలి

డిపో ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

బస్సులను తగ్గించి, డ్రైవర్లను ఇతర ప్రాంతాలకు వలస పంపి, ఆతర్వాత కావలి ఆర్‌టిసి బస్సు మూసి వేయాలనుకున్న డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు దుర్మార్గపు ఆలోచనను తక్షణం మానుకోవాలని కోరుతూ ఆర్‌టిసి కార్మిక సంఘాలు ఎస్‌డబ్ల్యుఎఫ్, ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పడిన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్‌టిసి డిపో ఎదుట వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రద్దు చేసిన సర్వీసులను పునరుద్ధరించి, నూతన డ్యూటీ ఛార్టులు వేయాలన్నారు. బెంగుళూరు సర్వీసులను పునరుద్ధరించి డబుల్ డ్రైవర్లతో బస్సులు తిప్పాలన్నారు. తిరుపతి ఒ.టి. సర్వీసులు వెంటనే రద్దు చేయాలన్నారు. ట్రాఫిక్ అనుభవం కల్గిన అసిస్టెంట్ మేనేజర్‌ను పిలిపించి, డ్యూటీ ఛార్టులు వేయాలన్నారు. కావలి–నెల్లూరు నాన్‌స్టాప్ సర్వీసులను రద్దుచేయడం మానుకోవాలన్నారు. రద్దు చేసిన నాన్‌స్టాప్ సర్వీసులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 2022సంవత్సరంలో ఏవైతే ఛార్టు'కీ'లు ఉన్నాయో వాటి ప్రకారం ప్రస్తుత డ్యూటీ ఛార్టు వేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి ఎస్‌డబ్లుఎఫ్ డిపో కార్యదర్శి పివిఎస్ ప్రసాద్, ఎంపాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వట్టికాల ప్రసాద్, డిపో అధ్యక్షులు బి.శ్రీను, నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో అధ్యక్షులు టి.ఆర్.ఎన్.రెడ్డి నాయకత్వం వహించారు.



ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలం లోని రామనాయుడుపల్లిలో మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పలువురికి గుండెకు సంబంధించి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయరాం మాట్లాడుతూ తన స్వగ్రామంలో స్థానిక ప్రాథమిక వైద్యాధికారి గోపీనాథ్, 104 వైద్య సిబ్బంది, మెడికవర్ హాస్పిటల్ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించామన్నారు. గుండెకు సంబంధించిన వైద్య పరీక్షలలో 45 సంవత్సరాలు పైబడిన వారిలో బిపి, షుగర్ ఉన్న రోగులకు స్క్రీనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామన్నారు. ఈ స్క్రీనింగ్ చేయడం వల్ల గుండెకు సంబంధించి లోపాలున్నా ముందుగానే నిర్ధారణ చేసుకోవచ్చన్నారు. అవసరమైతే తన స్వగ్రామంలో ప్రతినెలా వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 30 మందికి గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించమని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో మండలవ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు చన్నంపల్లి గ్రామానికి చెందిన త్రిపురబోయిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తిపై వరికుంటపాడు పోలీస్ స్టేషన్లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కారు బాడుగకు నడిపే వ్యక్తిగా ఉన్న లక్ష్మీనారాయణ మంగాపురం గ్రామానికి చెందిన గర్భిణిని, తూర్పు చన్నంపల్లి ఆశ కార్యకర్త సాయంతో హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. అదే కారులో ఆశా కార్యకర్త తిరిగి వస్తుండగా నిందితులు త్రిపురబోయిన లక్ష్మీనారాయణ ఆశ కార్యకర్తపై చేయి పట్టుకొని బలవంతం చేయగా తప్పించుకొని వచ్చిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు వరికుంటపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ వాస్తవాలను పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పలుచోట్ల గడపగడపకు మన ప్రభుత్వం

మేనిఫెస్టోను అందజేస్తున్న ఎంఎల్‌ఎ రామిరెడ్డి

ప్రజాశక్తి - కావలి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలే 2024లో రానున్న ఎన్నికల్లో వైసిపిని తప్పక గెలిపిస్తాయని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన 3వ వార్డులో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి జగనన్న స్టిక్కర్‌లను అతికిస్తూ, సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తూ, ప్రజలను పరామర్శ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేయకుండానే శిలాఫలకాలకే పరిమితమయ్యారని, ప్రజలను మోసగించారని తెలిపారు. ఈ ప్రాంతంతో రోడ్డును వేయించేందుకు వెంటనే భూమిపూజ చేసి, పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు మంగళవారం తన ఇంట ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులందరూ విచ్చేసి, విందును జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 3వవార్డు వైసిపి ఇన్‌ఛార్జి మండలి కృష్ణారావు, షమీముల్లా, నాయబ్‌రసూల్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనుమర్లపూడి వెంకట నారాయణ, కేతిరెడ్డి జగదీష్‌రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : సింగనపల్లి సచివాలయ పరిధిలోని మిట్టపాలెం, ఏనేపల్లి, నాగినేనిగుంట గ్రామాలలో సోమవారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పర్యటించారు. నాగినేని గుంటలో ఎంపి నిధులతో నిర్మించిన ఆర్‌ఒ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం తరపున అందిన సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతున్న వారిని చూచి వాళ్ల సంతోషాన్ని తాము పంచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కోసం గ్రామ సచివాలయాలను రైతు భరోసా కేంద్రాలను గ్రామాలలో ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థ ద్వారా వారి సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులలో ఎపి అగ్రస్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని రైతులు తెలియజేయగా వాటిని పరిష్కరించేందుకు ప్రతినెలా 21వ తేదీన రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బాట ఎస్‌సి కాలనీ వాసులు కరెంటు సమస్యపై ఎంఎల్‌ఎకు వివరించగా పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, స్థానిక సర్పంచ్, జెసి ఎస్ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు 33వ వార్డులో 6వ రోజు.సోమవారం "మా నమ్మకం నువ్వే జగనన్న" కార్యక్రమంలో భాగంగా వార్డులోని వారి ఇళ్లకు వెళ్లి జగనన్న పథకాలు అందరికీ అందుతున్నయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ అమరావేదగిరి సుబ్బరాయుడు గుప్తాతో పాటు వార్డులోని వాలంటీర్లు రెహమాన్, దారా శ్రీకాంత్, వైసిపి నాయకులు రాఘవేంద్ర, రాగం రమాదేవి, చిల్లర నరసింహారావు, కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, గృహసారథులు దారా సునీత, భైరవరపు సునీత, మంచి కలపాటి లక్ష్మీబాయి, పైడా లక్ష్మీపతి, గుంట్ల చంగల్ రావు, ఆనాల బ్రహ్మేశ్వరరావు, దంతంశెట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : జిల్లా వైసిపి ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి ఆదేశాలతో సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థల ఏర్పాటుతో ప్రజా సమస్యలు గ్రామస్థాయిలో పరిష్కారం అవుతున్నాయని అన్నవరం సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ అన్నారు. మండలంలో సోమవారం హరిజన వాడలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల వల్ల జరిగిన లబ్ధిని 'అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్‌లు దామెర్ల దేవదాసు, ఆలూరు నరసారెడ్డి, వైసీపీ నాయకులు గుమ్మిడి రమేష్, వాలంటీర్లు నీలం మహేంద్ర, బత్తల పూజిత, రహీం బాబు, దామెర్ల స్వాతిప్రియ, కలిసేటి సుమంత్, గోచిపోతల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : పంచాయతీలోని గమల్లపాలెం, ఇసుకదిబ్బ, గిరిజన వాడ, జలదంకి వడ్డీపాలెం బజారులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జలదంకి మండల వైసిపి కన్వీనర్ చేవూరు జనార్ధన్‌రెడ్డి ఆదేశాలతో జలదంకి మండలం సచివాలయం కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జలదంకి సర్పంచ్ చలంచర్ల అనురాధ, ఎంపిటిసి పోట్లూరి వెంకమ్మ, వైసిపి నాయకులు గున్నంరెడ్డి కృష్ణారెడ్డి, జలదంకి వైసిపి నాయకులు వాకా శ్రీనివాసులు, సచివాలయం కో కన్వీనర్, ఒంగోలు రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫిషింగ్ హార్బర్‌తో అభివృద్ధి

ప్రజాశక్తి-బిట్రగుంట : జువ్వలదిన్నె గ్రామంలో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్‌తో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భాగంగా సోమవారం జువ్వలదిన్నె గ్రామంలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు సొంత గ్రామమైన జువ్వలదిన్నె గ్రామంలో ఫిషింగ్ హార్బర్‌ను నిర్మించడం వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపాధి దొరుకుతుందని గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. సిఐ రాజేష్, ఇన్‌ఛార్జి తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, మేకల శ్రీను, గండూరి శ్రీను, రాయి వినోద్ యాదవ్, కర్తం సురేందర్ రెడ్డి, నాయకులు గోవిందు, ఏ కే సుందర్ రాజ్, పెండ్లి వెంకటేశ్వర్లు, మద్దిబోయిన శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-ఉదయగిరి : వైసిపి నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆపటం ప్రతిపక్షం తరం కాదని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 10వ రోజు ఏప్రిల్ 16 ఆదివారం ముగిసేసరికి, ఈ సర్వేలో మొత్తం 73 లక్షలు కుటుంబాలు పాల్గొన్నాయన్నారు. ఇప్పటివరకు జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా 55 లక్షల మిస్ట్ కాల్స్ వచ్చాయని తెలిపారు. వైసిపి నిర్వహిస్తున్న మెగా పీపుల్స్ సర్వే, ప్రజా మద్దతు పుస్తకానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. 2024 కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాలు ఇంటింటా పర్యటనలో పార్టీ నాయకులను స్వాగతిస్తున్నారని వారి దీవెనలు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలి రావాలని ఆశీర్వదిస్తున్నారన్నారు.

CHANGE OF SURNAME

I, KASSETTI SUKANYA(Before marriage) wife of NALLURU MADHU BABU, Resident of D.No.3-9-15, Kanyakaparameswari Temple Street, Kavali Town, SPSR Nellore Dt., is hereby declared that I have changed my surname as

NALLURU SUKANYA

(after marriage)

hereafter call all purpose in future

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి

గండిపాలెం గురుకుల పాఠశాలలో 5వ తరగతికి ప్రవేశంకు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ జి.మురళీకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల బాలుర గండిపాలెం 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు. నెల్లూరు జిల్లా పరిసర ప్రాంతాల విద్యార్థులు గండిపాలెం గురుకుల పాఠశాల బాలురకు దరఖాస్తు వెబ్‌సైట్ https://aprs.apcfss.inలో 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా 6,7,8 తరగతులకు ఒక్కొక్క సీటు మిగిలి ఉన్నందున ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అన్ని తరగతులకు మే 20న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అదే విధంగా నెల్లూరు జిల్లాలో బాలికలకు తుమ్మలపెంట, ఆత్మకూరు, వెంకటగిరి బాలురకి గండిపాలెం, చిలమానుచేను గురుకుల పాఠశాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరాలకు 9441601085, 6300485371 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

టిడిపి క్లస్టర్ సభ్యుల సమావేశం

ప్రజాశకి-కావలి

మాట్లాడుతున్న సుబ్బానాయుడు

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు అధ్యక్షతన కావలి పార్టీకార్యాలయంలో సోమవారం 4వ క్లస్టర్ ఇన్‌ఛార్జి మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో క్లస్టర్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు ప్రతి ఒక్కరితో మాట్లాడి తెలుగుదేశం పార్టీ గెలుపుకి తమవంతుగా అందించు సలహాలను స్వీకరించారు. ప్రతి కార్యకర్త రోజులో ఒక గంట పార్టీకి పనిచేస్తే మన గెలుపు సులభతరం అవుతుందని వచ్చిన వారికి సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, యూనిట్ ఇన్‌ఛార్జులు శానం హరి, కుందుర్తి కిరణ్ కుమార్, ఏ వెంకటేశ్వర్లు నాయుడు, బూత్ కన్వీనర్లు కమ్మిశెట్టి వెంకటరమణయ్య, కోసూరు సురేష్, పులిమి నరసింహారెడ్డి, గుండాబత్తిన నందకుమార్, గోపిశెట్టి సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి మాలకొండయ్య, గుర్రాల వెంకటేశ్వర ప్రసాద్, నేలపాటి కొండలరావు, షేక్ సుభాని, ఎండ్లూరి కొండప నాయుడు, ఎండ్లూరి సురేష్, వల్లూరు చెన్నకేశవులు, పులివర్తి రాజశేఖరరావు, మహిళ నేతలు గోళ్ల అమర జ్యోతి, కట్టమూరు శ్రీదేవి, వార్డు అధ్యక్షులు ఇగుటూరు మాల్యాద్రి, సయ్యద్ కరిముల్లా, పులిమి వెంకట మోహనకృష్ణ, వర్దినేని వెంకటేశ్వర నాయుడు, వార్డు ప్రధాన కార్యదర్శులు మరుపూడి గోపి, షేక్.గౌస్ మొహుద్దీన్, గోసు రవి యాదవ్, అంబటి కిషోర్, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. DISTRICT JUDGE AT SURYAPET

O.S.No. 9 OF 2022

Between:-

Chinthakuntla Madhu Kumar - Plaintiff

AND

Boddu Ranjitha & Another - Defendants

To,

Katamreddy Gurava Reddy, S/o **Gurava Reddy.** Age: 64 Years, Occ: Agriculture, R/o Thamidapadu Village of Vinjamuru Mandal, SPSR Nellore District. A.P.

(...Defendant No. 2)

Whereas the above named plaintiff filed the above suit against you and defendant No.1 for specific performance of contract. The above suit is posted on **24-04-2023** for your appearance, you are hereby summed to appear either in person or through an Advocate with your defense if any at **10:30 a.m.** on the above said date before the above said Hon'ble court. Failing which the suit will be Hard and determined set expertly.

(By the orders of the Hon'ble court)

J.A. Venkatanarayana Rao,
Sunkaraboina Raju
Advocates, Suryapet.
Cell: **98482 59281**

కందుకూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No. 799 / 2022

దివి వరలక్ష్మి - వాది

Vs

ఏకాంబరం నరశింహారావు - ప్రతివాది

To,

ఏకాంబరం నరశింహారావు, తండ్రి కొండయ్య, ప్రతివాది, R/o 60 అడుగుల రోడ్డు, కందుకూరు టౌన్, 30వ వార్డు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం శ్రీయుత కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **తేది:17-05-2023** న వాయిదా వేసియున్నందున ఆరోజు **ఉదయం 10.30 నిమిషములకు** స్వయముగా కాని, అడ్వకేట్ ద్వారా కాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున పై నంబరు కేసు తీర్మానించబడును.

ఇట్లు

బెజవాడ క్రిష్ణయ్య చౌదరి
వాది తరపు అడ్వకేట్,
కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **98664 14695**